ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-06-2025 బుధవారం

## నేడు సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్న కేటీఆర్



**హైదరాబాద్** నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటించనున్నారు. తంగళ్లపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య మృతికి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుంటయ్య తన భూమిని కాంగ్రెస్ నాయకుడు కబ్జా చేశాడంటూ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. నా భూమిని కాంగ్రెస్ నేత అక్రమంగా ఆక్రమించేశాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇక నాకు ప్లాట్ లేదు, నా బిడ్డ పెళ్లికి ఏమీ మిగల్లేదు, అంటూ ఆవేదనతో సూసైడ్ నోట్ రాశాడు. కుంటయ్య ఆరోపణల ప్రకారం, స్థానిక సీఐ, ఎస్సై కూడా స్పందించలేదు. ఫిర్యాదు చేసిన వ్యక్తిపైనే కేసు పెట్టారు. ఈ సంఘటనపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వెల్లివెళ్లుతున్నాయి. కుంటయ్య చావుకు కాంగ్రెస్ నేతలే బాధ్యతవహించాలంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డిమందు తాగి ప్రాణాలొదిలిన సీనియర్ నేత ఆత్మహత్యకు ముందు లేఖ రాసిన కుంటయ్య సోమవారం గడ్డిమందు తాగాడు. గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించినా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఆయన భార్య విజయ, కుమార్తెలు భార్గవి (22), దీక్షిత (11) తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కేటీఆర్ అన్నా, మా కుటుంబాన్ని ఆదుకోండి - సూసైడ్ లేఖ నా చావుకు కారణం కాంగ్రెస్ నేతలే. కేటీఆర్ అన్నా, మా కుటుంబాన్ని మీరు ఆదుకోండి, అంటూ సూసైడ్ లేఖలో వేదన వ్యక్తం చేశారు కుంటయ్య. దీంతో కేటీఆర్ అక్కడికి చేరుకుని కుటుంబానికి అండగా నిలవనున్నారు.

## ఆదాయం వృద్ధి గణనీయంగా పెంచే దిశలో కీలక కార్యాచరణ

**విజయవాడ** : రాష్ట్రంలో ఆదాయం వృద్ధి గణనీయంగా పెంచే దిశలో కీలక కార్యచరణ చేపట్టినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. జాతీయవృద్ధితో పోల్చుకుంటే ఇప్పటికే మన గ్రోత్ ఐదున్నర 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, జీఎస్టీపీ అంచనాలు, అభివృద్ధి సూచికలు, గ్రోత్ డ్రైవర్స్ వంటి అంశాలపై చంద్రబాబు అధికారులతో చర్చించారు. ప్రణాళిక శాఖ దృష్టి సారించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. రుణాలు తగ్గించుకోవడం, సంక్షేమానికి వనరులు సమకూర్చుకోవడం వంటివి అత్యంత కీలక అంశాలని చంద్రబాబు వివరించారు. వనరుల సమీకరణలో రాష్ట్ర సొంత ఆదాయం, కేంద్రం నుంచి వచ్చే నిధులతో పాటు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచించారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక శాఖ పని చేయాలని ఆదేశించారు. ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమీక్ష ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన ప్రామాణిక సమాచారాన్ని రూపొందించుకోవాలన్నారు. ఈ దిశగా ప్రణాళిక పనితీరు మెరుగు పరుచుకోవాలని చంద్రబాబు చెప్పారు. పెటుబడులను ఆకర్షించే విషయంలో ఏపీ బ్రాండ్ ప్రమోషన్ నిరంతరం జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 25 కెబినెట్ సమావేశాలు, 25 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించి.. పెద్ద ఎత్తున పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడితో ఆగకుండా..



ఆ ప్రాజెక్టులు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీ సచి వాలయంలో ప్లానింగ్ శాఖ ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్టీపీ ప్రొజె క్షన్స్,కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేస్తూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికిమించి ఏపీ తలసరి ఆదా యం పెరిగిందన్నారు.


## కేటీఆర్, అరవింద్ కుమార్ జాయింట్ విచారణకు ఏసీబీ ప్రణాళిక

ఫార్ములా ఈరేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు - మొబైల్, ల్యాప్‌టాప్ అప్పగించాలంటూ గడువు తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫార్ములా ఈరేస్ కేసులో దర్యాప్తు వేగంగా సాగుతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పై అవినీతి నిరోధక శాఖ నిఘా కఠినంగా పెంచింది. కేసులో కీలక ఆధారాల సేకరణకు కృషి చేస్తున్న ఏసీబీ అధికారులు తాజాగా కేటీఆర్ కు నోటీసులు జారీ చేశారు. ఆయన ఉపయోగించిన మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్‌లను ఈరోజు సాయంత్రం వరకు తమకు అందజేయాలని ఆదేశించారు. ఫార్ములా ఈరేసు నిర్వహణలో జరిగిన నిధుల అక్రమ బదిలీలకు సంబంధించి డిజిటల్ ఆధారాల సేకరణే లక్ష్యంగా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. అయితే ఈ నోటీసులపై కేటీఆర్ న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. ఎలక్ట్రానిక్ పరికరాలను అప్పగించాల్సిన అవసరం లేదన్న అభిప్రాయాన్ని న్యాయ నిపుణులు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఏసీబీకి తన మొబైల్, ల్యాప్‌టాప్ సమర్పించకపోవచ్చనే ఊహాగానాలు రాజకీయంగా పెరుగుతున్నాయి. డిజిటల్ ఆధారాలు మాయం చేయబడవచ్చనే అనుమానాల నేపథ్యంలో ఏసీబీ తమ దర్యాప్తును మరింత వేగవంతం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అరవింద్ కుమార్‌పై దృష్టి - విదేశాల నుంచి రాగానే సంయుక్త విచారణ మరోవైపు, ఈ కేసులో కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను కలిసి విచారించేందుకు ఏసీబీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అరవింద్ కుమార్ ఈ నెల 21న హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఆయన వచ్చిన తర్వాత వారం రోజుల్లోగా ఇద్దరినీ ఉమ్మడిగా విచారించేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అరవింద్ కుమార్ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఫార్ములా ఈ రేసు నిర్వహణ సంస్థ ఎఫ్ఈఓకు నిధుల బదిలీ వ్యవహారంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే తాను నడుచుకున్నానని అరవింద్ కుమార్ ఇదివరకే ఏసీబీకి స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా, హెచ్ఎండీఏ ఖాతాల నుంచిముఖ్యంగా, హెచ్ఎండీఏ ఖాతాల ఎఫ్ఈవో సంస్థకు నిధులు విడుదల చేయడానికి సంబంధించి కేటీఆర్ తన వాట్సాప్ ద్వారా అరవింద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారనే కోణంలో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వాట్సాప్ సంభాషణల గురించి అరవింద్ కుమార్ ఏసీబీ విచారణలో వివరించినట్లు సమాచారం. రాజకీయ దుమారం ఇంకా ముదురుతున్నదే ఈ నేపథ్యంలోనే ఆ సమయంలో ఉపయోగించిన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను అప్పగించాలని కేటీఆర్‌ను ఏసీబీ కోరినట్లు తెలుస్తోంది. కాగా, ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న కుమార్ వ్యక్తిగత కాగా, ఈ కేసులో ఏ2 నిందితుడిగా ఉన్న అరవింద్ కుమార్ వ్యక్తిగత సెలవుపై విదేశాలకు వెళ్లడంపై ఏసీబీ అధికారులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, ఆయన సెలవును రద్దు చేసి తక్షణమే విధుల్లో చేరాలని సీఎస్ కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లినట్లు సమాచారం.



## రెండు ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి

**ఆంధ్రప్రదేశ్** రాజధాని అమరావతిలో కేంద్ర కార్యాలయాల నిర్మాణాలు పట్టాలెక్కనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో అమరావతి నిర్మాణం మరో అడుగు ముందుకు వేసింది. రాజధాని అమరావతిలో కీలకమైన రెండు ప్రాజెక్టులకు కేంద్రం మంగళవారం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కొలువు దీరనున్నాయి. అయితే అవి వేర్వేరుగా కాకుండా ఒకేచోట ఉండేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అందులో భాగంగా వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మించనున్నారు. అలాగే ఈ ఉమ్మడి కేంద్ర సచివాలయంలో పనిచేసే ఉద్యోగులకు ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కీలకమైన ఈ రెండు ప్రాజెక్టులను రూ.2,787 కోట్లతో చేపట్టనున్నారు. గవర్నమెంట్ కాంప్లెక్స్ ప్రాజెక్టులనూ కేంద్ర ప్రజాపనుల విభాగం చేపట్టనుంది. ఉమ్మడి కేంద్ర సచివాలయ నిర్మాణం కోసం 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 22 ఎకరాల 53 సెంట్లు కేటాయించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ ఏజీసీ పరిధిలో 5.53 ఎకరాలు, దానికి వెలుపల 17 ఎకరాలు ఇచ్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ మూడు ముక్కలాటకు దిగడంతో నిర్మాణాలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు రాలేదు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక ఆ రెండు ప్రాజెక్టుల్ని పునఃప్రారంభించేందుకు ప్రయత్నాలు చేశారు. కేంద్ర




పట్టణాభివృద్ధి ఈ క్రమంలోనే కీలకమైన ఈ రెండు ప్రాజెక్టుల్ని తిరిగి పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ వచ్చింది. రాజధానిలో సీపీడబ్ల్యూడీ కి 22.53 ఎకరాల కేటాయించేందుకు మళ్లీ ఆమోదం తెలిపింది. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ను కలిసిన సందర్భంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రి పెమ్మసాని ప్రత్యేక చొరవ తీసుకున్నారు.



## జగన్ పల్నాడు పర్యటనపై వివాదం ఎందుకు?

**ఆంధ్రప్రదేశ్** మాజీ సీఎం , వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పర్యటన చేస్తున్నారు. ఇక్కడ 2024 జూన్ 9న వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. జగన్ ఈ సందర్భంగా అతని విగ్రహాన్ని ఆవిష్కరణ చేయనున్నారు. కానీ ఈ సందర్భం చుట్టూ రాజకీయ వివాదం రగులుతోంది. టీడీపీ వైసీపీ: ఆరోపణలు ప్రత్యారోపణలు నాగమల్లేశ్వరరావు గత ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని బెట్టింగ్ పెట్టి ఓడిపోయాడని, దాని నిరాశలో ఆత్మహత్య చేసుకున్నాడని వాదిస్తున్నారు. అయితే వైసీపీ నాయకులు దీన్ని తిరస్కరిస్తూ, టీడీపీ నాయకులు మరియు పోలీసులు అతనిపై వేధింపులు చేసి ఆత్మహత్యకు ప్రేరేపించారని ఆరోపిస్తున్నారు. ఈ వివాదం వల్ల రాజకీయ హోరాహోరి ఏర్పడింది. రాజకీయ ప్రభావం మరియు ప్రతిస్పందన జగన్ ఈ పర్యటన ద్వారా నాగమల్లేశ్వరరావు స్మృతిని గౌరవిస్తున్నట్లు ప్రకటించారు. కానీ టీడీపీ దీన్ని రాజకీయ ప్రయోజనం కోసం ఉపయోగిస్తున్నారని విమర్శిస్తోంది. ఈ సంఘటన రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతను పెంచింది. రెండు పార్టీలు తమ వాదనలతో ప్రజల మద్దతు పొందే ప్రయత్నంలో రెండు పార్టీలు తమ వాదనలతో ప్రజల మద్దతు పొందే ప్రయత్నంలోఉన్నాయి. ఈ వివాదం ఎలా ముగుస్తుందో అనేది ఇప్పటికీ చర్చనీయాంశంగా ఉంది.

## తెలంగాణ లో ఓటు హక్కు ఉన్న 30 వేల మంది పేర్లు తొలగింపు

కేంద్ర ఎన్నికలు సంఘం తాజా మార్గదర్శకాలను అనుసరించి, డబుల్ ఓట్లను గుర్తించేందుకు కృషి సాగుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన బీఆర్‌కేఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల నమోదు లోపాలను దూరం చేయాలని ఈసీఐ లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ, తమిళనాడు, కర్ణాటక లాంటి రాష్ట్రాలకు చెందిన వారు తెలంగాణలో కూడా ఓటు హక్కు కలిగి ఉన్నట్లు గుర్తించామని సీఈఓ వెల్లడించారు. ఇలాంటి దాదాపు 58 వేల మంది వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం పంపించిందని చెప్పారు. ఈ జాబితాలోని వారిని సంప్రదించి, వారి సూచన మేరకు ఒక రాష్ట్రంలోని ఓటు తొలగిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 30 వేల మంది పేర్లు తొలగించామని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్యకు పరిమితి ఇప్పటివరకు ఒక్కో బూత్‌లో 1500 మంది ఓటర్లు ఉండేవారు. ఇప్పుడు ఆ సంఖ్యను 1000కి పరిమితం చేయాలని ఈసీఐ నిర్ణయించిందని తెలిపారు. దీంతో రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాల సంఖ్య పెరగనుంది. ఇది ఓటర్లకు మరింత సౌలభ్యంగా ఉండేలా మారనుంది. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు తమ మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని సీఈఓ తెలిపారు. ఓటింగ్ సమయంలో మొబైల్ వాడకాన్ని నిరోధించడమే దీని వెనుక ఉద్దేశమన్నారు. ఆధార్ అనుసంధానం బాధ్యతా కాకపోయినా ప్రోత్సాహంవోటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం తప్పనిసరి కాదని, కానీ మరింత ఖచ్చితమైన డేటా కోసం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇది ఎన్నికల స్వచ్ఛతకు తోడ్పడుతుందని వివరించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి విషయాన్ని అసెంబ్లీ గెజిట్ ద్వారా ఈసీఐకి పంపించామని చెప్పారు. అయితే ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఎప్పుడు నిర్వహించాలన్నది కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించాల్సిన అంశమని స్పష్టం చేశారు.



## అబద్ధపు ప్రచారాలు చేయవద్దని మీడియాకు కొమ్మినేని హితవు

సీనియర్ జర్నలిస్టు, కొమ్మినేని శ్రీనివాసరావు (కేఎస్ఆర్) తాజాగా చేసిన వ్యాఖ్యలు మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. ఇటీవల తాను ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల్లో తనకు అండగా నిలిచిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఆయన భార్య వైఎస్ భారతీరెడ్డికి కొమ్మినేని శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తాను నిర్దోషిగా బయటపడటానికి వారి చొరవే కారణమని, వారు అందించిన సహకారం వల్లే తాను మళ్లీ ప్రజల ముందుకు రాగలిగానని పేర్కొన్నారు. ఇది సాధ్యమైందని తాను ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల గురించి, ఆ సమయంలో తనకు అండగా నిలిచిన వారి గురించి కొమ్మినేని శ్రీనివాసరావు తన మనోభావాలను పంచుకున్నారు. తాను మధ్యతరగతికి చెందిన వ్యక్తినని, సుప్రీంకోర్టు వరకు వెళ్లడం తన ప్రతిభ కాదని, కేవలం వారి చొరవ, న్యాయం కోసం వారు చేసిన పోరాటం వల్లే ఇది సాధ్యమైందని కేఎస్ఆర్ స్పష్టం చేశారు. ఈ పోరాటంలో సహకరించిన సుప్రీంకోర్టు, మంగళగిరి కోర్టులోని న్యాయవాద బృందానికి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కుట్ర జరగడం తనకు లభించిన ప్రజాదరణ చూసి ఆశ్చర్యపోయానని, భిన్నమైన భావజాలాలున్న వారు సైతం తనను కలిసి ఆవేదన వ్యక్తం చేసిన తీరు మర్చిపోలేనని కొమ్మినేని పేర్కొన్నారు. నా 50 ఏళ్ల జర్నలిజం కెరీర్‌లో ఎప్పుడూ రాని మచ్చతో జీవితాన్ని చాలించాల్సి వస్తుంమోనని బాధ పడ్డాను. అరెస్టులకు భయపడి కాదు, నా వ్యక్తిత్వం, విశ్వసనీయత దెబ్బతీసేలాకుట్ర జరగడం నన్ను చాలా ఆవేదనకు గురిచేసింది" అని ఆయనవిచారం వ్యక్తంచేశారు.



కొమ్మినేని భావోద్వేగంగా కొందరు తన ఊపిరి తీయాలని చూస్తే జగన్, భారతి తనకు ఊపిరి పోసి పునర్జన్మనిచ్చారని కొమ్మినేని భావోద్వేగంగా అన్నారు వారికి నా శతకోటి దండాలు. ఊపిరి తీయడం సులభం, కానీ ఊపిరి పోయడం కష్టం. అలాంటిది వారు నాకు మళ్లీ ఈ అవకాశం కల్పించారు" అని తెలిపారు. తాను జైల్లో ఉన్న సమయంలో కూడా కఎస్ఆర్ లైవ్ షోను అదే బ్రాండ్‌తో కొనసాగించడం తన పట్ల వారికి ఉన్న గౌరవాభిమానాలను తెలుపుతోందని, వారికి ఏ విధంగా కృతజ్ఞతలు చెప్పాలో అర్థం కావడం లేదని అన్నారు. తెలిసిన వారు కొందరు మిత్రులు, తనతో కలిసి పనిచేసిన సహచరులే తనకు వ్యతిరేకంగా వార్తలు రాయడం, అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తనను బాధించిందని కేఎస్ఆర్ అన్నారు. నా గురించి బాగా తెలిసిన వారు కూడా ఇలా చేయడం ఆశ్చర్యం కలిగించింది. విమర్శించడం తప్పుకాదు, కానీ లేనివి, అబద్ధాలు సృష్టించకూడదు. మీడియా పవిత్రంగా ఉండాలి" అని ఆయన హితవు పలికారు. తాను ఎవరినీ నిందించడం లేదని, ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతానికి కేసుల జోలికి వెళ్లకుండా, తన మనోవేదనను పంచుకునేందుకే ఈ అవకాశం తీసుకున్నానని కొమ్మినేని శ్రీనివాసరావు వివరించారు.

## కుప్పం మహిళ ఘటనలో ప్రభుత్వం స్పందించకపోతే నేనే రంగంలోకి దిగుతా

ప్రభుత్వం తప్పిస్తే నేనే రంగంలోకి దిగుతా" హెచ్చరిక చిత్తూరు జిల్లా కుప్పంలో చోటు చేసుకున్న అమానుష ఘటనపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ తీవ్రంగా స్పందించారు. ఓ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన దారుణ ఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ ఇప్పటవరకు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తాను ప్రత్యేకంగా లేఖ రాసినట్లు తెలిపారు. తన లేఖ కు వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు తీసుకురావాలని కోరారు. అయితే, ఈ ఘటనపై వెంటనే స్పందించినందుకు సీఎం చంద్ర బాబును అభినందిస్తున్నానని తెలిపారు. కానీ స్పందన ఒక్కటే కాకుండా చర్యలూ ఉండాలన్నది తన అభిప్రాయమని వివరించారు. ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలి బాధిత మహిళపై జరిగిన దాడిని కేఏ పాల్ తీవ్రంగా ఖండించారు. ఆమెను కొట్టిన వారిపై ఐపీసీ 302 సెక్షన్ కింద హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా ఉండాలంటే శాశ్వత పరిష్కారాలు తీసుకోవాలి. అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలి"అని ఆయన పేర్కొన్నారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన సమయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. అప్పులిచ్చి వేధించే వారిపై కఠిన చట్టం అవసరం అప్పులిచ్చి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమిళనాడులో స్టాలిన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల తరహాలో ఇక్కడ కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

## మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో రేవంత్ రేపు భేటీ

**ఢిల్లీ** పర్యటనపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి - టోనీ బ్లెయిర్‌తో కీలక భేటీ, కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ రాత్రి ఆయన హైదరాబాద్ నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. ఈ పర్యటన రెండు రోజుల పాటు కొనసాగనుండగా, ఇందులో ఆయన పలు కీలక కార్యక్రమాల్లో పాలొనబోతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఈ పర్యటనలో స్పష్టమైన దిశగా చర్చలు జరగనున్నాయి. టోనీ బ్లెయిర్‌తో భేటీ - పెట్టుబడుల పై దృష్టి ఈ పర్యటనలో అత్యంత ముఖ్యమైన అంశం ఇంగ్లండ్ మాజీ అత్యంత ముఖ్యమైన అంశం ఇంగ్లండ్ మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్‌తో రేవంత్ రెడ్డి భేటీ కావడమే. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టోనీ బ్లెయిర్ ప్రస్తుతం టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థను నడుపు తున్నారు.



# బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు




బెదిరింపు ఈమెయిల్‌తో ఉద్రిక్తత, గంటల పాటు తనిఖీలు, ఎటువంటి బాంబు లేదని అధికారుల ప్రకటన హైదరాబాద్ నగరంలోని బేగంపేట విమానాశ్రయంలో బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి వచ్చిన బెదిరింపు ఈమెయిల్ వలన ఆ ప్రాంగణమంతా క్షణాల్లో అప్రమత్తతకు లోనైంది. విమానాశ్రయంలో బాంబు పెట్టాం" అనే ఈమెయిల్‌తో పోలీసులు, భద్రతా విభాగాలు, విమానాశ్రయ అధికారులు అలెర్ట్ అయ్యారు. ప్రయాణికులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఇది నిజమేనా, ఎక్కడ పెట్టారు అనే అనుమానాలతో సమస్త అధికార యంత్రాంగంయాక్షన్‌లోకి దిగింది. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ రంగప్రవేశం ఈ సమాచారం అందుకున్న వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నాయి. వారి చురుకైన చర్యలతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణమంతా అత్యున్నత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. టెర్మినల్స్, ప్రయాణికుల బాగేజీ ప్రాంతం, పార్కింగ్ ఏరియా, రన్‌వే పక్కల వరకు ప్రతి మూలను మెరుగ్గా గాలించారు. విమానాశ్రయంలో ఉన్న ప్రయాణికులు భయంతో ఒక్క క్షణం శ్వాస వదలని పరిస్థితి ఏర్పడింది. ఎటువంటి పేలుడు పదార్థాలూ లభ్యం కాలేదు గంటల తరబడి జరిగిన తనిఖీల్లో ఎటువంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభ్యం కాలేదని అధికారులు స్పష్టం చేశారు. బాంబు లేదని అధికారికంగా ప్రకటించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇది ఒక హోక్స్ కాల్ అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈమెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించే పనిలో సైబర్ క్రైమ్ విభాగం నిమగ్నమైంది. ప్రయాణికులకు ఊపిరి, విమానాల రాకపోకలకు అంతరాయం లేదు ఈ హడావుడి మధ్యలోనూ ఎటువంటి విమాన రాకపోకలకు అంతరాయం కలగలేదు. అధికారుల సమర్థ నిర్వహణ వలన ప్రయాణికుల ఆందోళనను సమర్థంగా నియంత్రించారు. తనిఖీలు పూర్తయిన తర్వాత సాధారణ కార్య కలాపాలు తిరిగి ప్రారంభ మయ్యాయి. అయినప్పటికీ, భద్రతకు సంబంధించి అధికార వర్గాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలనే అవసరం వ్యక్తమవుతోంది.

# ఏపీ ప్రజలకు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరిక

సైబర్ మోసాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో, రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా ప్రజలను కీలకంగా హెచ్చరించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లకు వచ్చే సందేశాల్లోని అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకుండా అప్ర మత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా తిశిరీ రూపంలో వచ్చే లింక్‌లపై క్లిక్ చేయెుద్దని పేర్కొన్నారు.కొందరు సైబర్ నేరగాళ్లు కొద్దిరోజులుగా పీఎం కిసాన్ యోజన, ఎస్‌బీఐ ఈకేవైసీ, ఐసీఐసీఐ బ్యాంకు క్రెడిట్ కార్డు పేర్లతో మోసపూరిత లింక్స్ పంపిస్తున్నారన్నారు. ఆ ఏపీకే ఫైల్స్ లింక్‌లపై క్లిక్ చేస్తే వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందంటున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ కోరారు. సైబర్ కేటుగాళ్లకు ముఖ్యంగా ఏపీలో రైతుల్ని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. పీఎం కిసాన్ పేరుతో వాట్సాప్ ద్వారా నకిలీ ఏపీకే లింక్‌లను పంపిస్తున్నారు. పొంపాటున వాటిని క్లిక్ చేయగానే మొబైల్‌లో వ్యక్తిగత సమాచారం మొత్తం సైబర్ కేటుగాళ్లకు చేరుతోంది. ఇటీవల సత్యసాయి జిల్లాలో ఒక రైతు ఇలా మోసపోయాడు, పీఎం కిసాన్ యోజన పేరుతో వచ్చిన ఫేక్ ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేశాడు. ఆ వెంటనే ఆ రైతు బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.94 వేలు పోయాయి. ఇలాంటి మోసాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని గుర్తించారు.ఈ క్రమంలో ఏపీలో సైబర్ విభాగం సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజలు గూగుల్ ప్లే స్టోర్ నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ప్లే ప్రొటెక్ట్ సదుపాయాన్ని ఆన్ చేసుకోవాలని అలాగే ముందస్తు జాగ్రత్తగా నార్టన్, బిట్ డిఫెండర్, అవాస్ట్ వంటి యాంటీ వైరస్ యాప్‌లను ఉపయోగించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే లింక్‌లను క్లిక్ చేయెుద్దని ఏపీ డీజీపీ హెచ్చరించారు. అంతేకాదు అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.రాష్ట్రంలో సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలు అరికట్టడానికి జిల్లాకు ఒక సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామ్ము అని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సైబర్ నేరగాళ్ల విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఏపీకే లింక్స్ క్లిక్ చేయెుద్దని సూచించారు.

# తమిళనాడు ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం ..



తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా కళంబాక్కం ప్రాంతంలో జరిగిన ఓ ప్రేమ వ్యవహారంలో యువకుడి కిడ్నాప్ కేసు తీవ్ర దుమారానికి దారితీసింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు ఆదేశాల మేరకు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెచ్.ఎం. జయరామ్‌ను అరెస్టు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేసింది. సుప్రీంకోర్టు ఆగ్రహం దీనిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఓ సీనియర్ పోలీసు అధికారి విచారణలో పాల్గొన్నందుకు ఆయనను ఎలా సస్పెండ్ చేస్తారంటూ తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆయనను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళ్తే.. కళంబాక్కంకు చెందిన ఓ యువకుడు ఇటీవల తేనికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత ఆ యువకుడి 16 ఏళ్ల సోదరుడు కిడ్నాప్ అయ్యాడు. ఈ కిడ్నాప్ వ్యవహారంలో ఏడీజీపీ జయరామ్‌కు సంబంధం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఇటీవల విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు ఏడీజీపీని అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దాంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. పిటిషన్‌పై విచారణ ఈ క్రమంలో ఏడీజీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అరెస్టైన వారు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఏడీజీపీ హోదాలో ఉన్న తనను అరెస్టు చేశారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ కౌన్సిల్ వాదనలు వినిపించారు. అసహనం ఏడీజీపీని కస్టడీలోకి తీసుకుని విచారణ అనంతరం మంగ ళవారం సాయంత్రమే విడుదల చేశామని ఆయన సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే తనను పోలీసులు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిందని ఏడీజీపీ వాదించారు. దాంతో సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది. ఆయనొక సీనియర్ పోలీసు అధికారి అని, ఆయయను సస్పెన్షన్‌లో పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఆశ్చర్యం కలిగించాయని వ్యాఖ్యా నించింది. ఆ ఉత్తర్వులు నిరుత్సాహపరిచేలా ఉన్నాయని కోర్టు ఆగ్రహించింది. గురువారం నాటికి ఏడీజీపీపై సస్పెన్షన్‌ను చేసి.. ఆసమాచారాన్ని న్యాయస్థానానికి ఆదేశించింది.

# ఫాస్టాగ్‌పై కేంద్రం కీలక నిర్ణయం.. వాహనదారులకు గుడ్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వం తాజాగా ఫాస్టాగ్ విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. ఇది వాహనదారుల కోసం మంచి వార్త అని చెప్పవచ్చు. కొత్త మార్గదర్శకాలు, కొత్త ఆదేశాలు మరియు ప్రణాళికలు వాహనదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడమే లక్ష్యం. నేషనల్ హైవేలపై ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కొత్త ఫాస్టాగ్ పాలసీని తీసుకొచ్చింది. అన్ని రహదారులపై ప్రతిసారీ టోల్‌ట్యాక్స్ చెల్లించాల్సిన పనిలేకుండా ఒకేసారి ఏడాదికి చెల్లించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకొచ్చింది. ఈ పాస్ ద్వారా వాహనదారులు రూ.3వేలు చెల్లించి ఏడాదంతా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించొచ్చు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం ఎక్స్‌లో పంచుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ వార్షిక పాస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. యాక్టివేట్ చేసిన పాస్‌లు ఏడాదిపాటు లేదా 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతాయని వెల్లడించారు. కార్లు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ పాస్ యాక్టివేషన్ కోసం త్వరలోనే లింక్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు నితిన్ గడ్కరీ వెల్లడించారు. రాజ్‌మార్గ్ యాప్‌తోపాటు విబీతి, ల్నీళిగిబీ వెబ్‌సైట్లలో ఈ లింగ్ అందుబాటులోకి వస్తుందన్నారు.




## కారులో అడ్డంగా దొరికిపోయిన విజయ్ రష్మిక

టాలీవుడ్‌లో హాట్ రూమర్ కపుల్‌గా నిలిచిన విజయ్ దేవరకొండ, రష్మిక మంధన్న మరోసారి సోషల్ మీడియా లో వైరల్ గా మారారు. తాజాగా ముంబై ఎయిర్‌పోర్టు వద్ద వీరిద్దరూ ఒకే కారులో ప్రయాణించటం కెమెరాల కంటపడ్డది. తొలుత విజయ్ ఎయిర్‌పోర్టు నుంచి బయటకు రాగా, కొంత సేపటికే రష్మిక కూడా అదే కారులో అక్కడకు చేరారు. వీరి మధ్య సంబంధం ఉన్నట్టు మళ్లీ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లు అయ్యింది. ఇటీవలి కాలంలో పలు ఈవెంట్లకు వీరిద్దరూ ఒకే చోట కనిపించడం, ఒకరిపై మరొకరు ప్రశంసలు కురిపించడం వంటి ఘటనలు ఇప్పటికే చర్చనీయాంశంగా మారాయి. ఇప్పుడు ఇదే కారులో కనిపించడంతో వీరి సంబంధం గురించి అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అయితే ఇప్పటివరకు ఇద్దరూ తమ మధ్య ఉన్న రిలేషన్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయినా సోషల్ మీడియాలో వీరి జోడీకి సంబంధించిన వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి.

# జగన్ కాన్వాయ్ లో కారు ఢీ కొని వృద్ధుడు దుర్మరణం

వైఎస్ జగన్ గుంటూరు పర్యటనలో విషాదం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు జిల్లాలో పర్యటిస్తుండగా ఓ విషాద ఘటన చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్‌లోని వాహనం ఓ వృద్ధుడిని ఢీకొట్టడంతో అతడు తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ వద్ద చోటుచేసుకుంది. వైఎస్ జగన్ ఈ రోజు ఉదయం తాడేపల్లి నుంచి సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామానికి భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. పర్యటనను పురస్కరించుకుని పెద్దఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాహన ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలతో, నినాదాలతో సందడి చేసిన ఈ ర్యాలీ అనంతరం దురదృష్టకర సంఘటన ప్రజల మనసును కలిచివేసింది. వృద్ధుడిని ఢీకొన్న కాన్వాయ్ వాహనం జగన్ కాన్వాయ్ వెళ్లే మార్గంలో వృద్ధుడు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఓ వాహనం అతడిని వేగంగా ఢీకొట్టింది. స్థానికుల కథనం ప్రకారం, వృద్ధుడు మార్గదాటి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించినా, ఆయన గాయాలు తీవ్రమవడంతో మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడిని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు, పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే కాన్వాయ్ ఆగకుండా ముందుకు వెళ్లిపోవడంతో, ఇది సామాన్య ప్రజల జీవితాలకు న్యాయమా? అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కాన్వాయ్ వాహనం ఢీకొన్నా.. ఒక్క వాహనం ఆగకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణం ప్రజల ఆవేదన మరింత ఎక్కువైంది. వృద్ధుడిని ఢీకొట్టి కూడా కాన్వాయ్‌లోని ఏ ఒక్క వాహనం ఆగకుండా వెళ్లిపోవడాన్ని ప్రజలు ఖండిస్తున్నారు. జన నాయకుల పర్యటనలో ప్రజలే బలి కావాలా?" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కవాడైనా కారు ఆగి సహాయం చేసి ఉంటే ఆయన ప్రాణాలు కాపాడవచ్చు అనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. రాజకీయ నేతలు ప్రాధాన్యమా, సామాన్యుల ప్రాణాల ప్రాముఖ్యతా అనే చర్చలు జరుగుతున్నాయి. వైసీపీ నేతలు ఘటనపై స్పందించకపోవడం, బాధిత కుటుంబానికి ఎటువంటి పరామర్శ కనబరపెట్టకపోవడం ప్రజల అసహనానికి దారితీస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ పర్యటనల నిర్వహణలో ప్రజల భద్రతపై ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు చెబుతున్నారు. ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. కాన్వాయ్‌లోని వాహనాల రికార్డులు, సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. వృద్ధుడిని ఢీకొన్న వాహనం వివరాలు తేలిన అనంతరం చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# అమిత్ షాతో నారా లోకేశ భేటీ

ఆంధ్రప్రదేశ్ మంత్రి, నారా లోకేశ్ బుధవారం ఢిల్లీ వెళ్లి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ సమావేశం దాదాపు 25 నిమిషాల పాటు సాగింది.ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలు, అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న పథకాలు వంటి అంశాలపై లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది. అధికారికంగా భేటీ వివరాలు వెలువడకపోయినా, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఇది సూక్ష్మంగా ప్రణాళికాబద్ధమైన సమావేశం కావచ్చని తెలుస్తోంది. మర్యాదపూర్వకంగా భేటీ ఈ సమావేశం అనంతరం లోకేశ్ మరికొందరు కేంద్ర మంత్రులను కూడా కలవనున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రులు చిరాగ్ పాసవాన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్ ను ఆయన కలవనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా లోకేశ్ ఈరోజు ఉదయం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో కూడా మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.



# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్



తెలంగాణలో డిజిటల్ రంగ అభివృద్ధికి మరో కీలక కార్యక్రమం హైదరాబాద్‌లో బుధవారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైటెక్ సిటీలో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన"గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడగా, అదే ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి సెంటర్ను మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు.బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందని, ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఇన్నోవేటివ్ కంపెనీ హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.గూగుల్ ఒక ఇన్నోవేటివ్ కంపెనీ, మా ప్రభుత్వం కూడా ఇన్నోవేటివ్‌గానే పని చేస్తుంది. రాష్ట్రంలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా మారుతోందని, అందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమని వివరించారు. ఆర్థిక వ్యవస్థ రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రైజింగ్ కార్యక్రమం లో భాగంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. ఇక్కడి మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, ధనిక పెట్టుబడిదారులకు దీటైన పోటీదారులుగా ఎదుగుతున్నారు. ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు, వినూత్న విధానాలు తీసుకొస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

## అల్లూరి జిల్లాలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు మృతి

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దేవీపట్నం అటవీ ప్రాంతంలోని కొండమొదలు వద్ద గ్రేహౌండ్స్ సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. రంపచోడవరం, మారేడుమిల్లి అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు నేతలు చనిపోయారు. చనిపోయిన వారిలో మావోయిస్టుల అగ్రనేత చలపతిరావు భార్య అరుణ, గాజర్ల రవి అలియాస్ ఉదయ్, అంజు ఉన్నారు. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఘటనా స్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. కొండ మొదలు, కొయ్యలగూడెం, చింతకూరు దగ్గర ఈ కాల్పులు జరిగాయి. చని పోయినవారిలో అరుణ స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలిగా ఉన్నారు. గాజర్ల రవి కేంద్ర కమిటీ సభ్యుడు కాగా అంజు ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీలో ఏసీఎంగా ఉన్నారు. మావోయిస్టులు మావోయిస్టుల అగ్రనేత చలపతిరావు భార్య అరుణ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో నిందితురాలుగా ఉన్నారు. 2018లో డుంబ్రిగుడ దగ్గర వారిని మావోయిస్టులు కాల్చి చంపిన ఘటన కలకలం రేపింది. అరుణ సొంత ఊరు విశాఖపట్నం జిల్లాలోని కరకవానిపాలెం కాగా ఉదయ్‌పై రూ.25 లక్షలు, అరుణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. కాగా,ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అంతేకాదు గత రెండు, మూడు నెలలుగా వరుసగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లలో దాదాపు 200మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని చెబుతున్నారు.



# ఇకపై ఎవరైనా రైళ్లపై రాళ్ల దాడి చేస్తే జైలు శిక్ష తప్పదు



దేశవ్యాప్తంగా ఇటీవల రైళ్లపై రాళ్లదాడుల ఘటనలు పెరిగిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభమైన తర్వాత అలాంటి ఘటనలు మరింత పెరిగాయి. ప్రయాణికుల రక్షణకు తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కానీ కొందరు ఆకతాయిలు రైళ్లపై రాళ్లు వేసి, ప్రమాద పరిస్థితులు సృష్టించడంతో రైల్వే శాఖ అప్రమత్తమైంది. ఏపీలో ఇటీవల వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పై ముగ్గురు యువకులు రాళ్లతో దాడి చేశారు,దీంతో రైల్వే అధికారులు మరోసారి హెచ్చరించారు. ఎవరైనా రైళ్లపై రాళ్ల దాడి చేసి రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ హెచ్చరించారు. ఆస్తులకు నష్టం ఎవరైనా రాళ్ల దాడికి పాల్పడినా, రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే 139లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.రైల్వే చట్టంలోని సెక్షన్ 153 ప్రకారం రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని శీదిళి జనరల్ మేనేజరు అరుణ్‌కుమార్ జైన్ హెచ్చరించారు. 2025 జనవరి నుంచి మే నెల వరకు 100 మందికిపైగా రైళ్లపై రాళ్ల దాడికి పాల్పడ్డారని, వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచామన్నారు. ఈ మొత్తం కేసుల్లో 12 మందిని కోర్టు దోషులుగా నిర్ధారించి ఒక నిందితుడికి 15 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మిగిలిన 11మందికి మాత్రం రూ.30,500 జరిమానా విధించినట్లు చెప్పారు. రైల్వేశాఖ అలాగే ఎవరైనా రైల్వే పట్టాలపై ప్రమాదకర వస్తువులు ఉంచినా నేరమే అన్నారు.అలా చేసిన 29 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.మరోవైపు రైల్వేశాఖ కొత్తగా 200 రైళ్లను పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది.ఈ మేరకు రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వీటిలో 100 మెము రైళ్లు, 50 నమో భారత్, 50 అమృత్ భారత్ రైళ్లు ఉన్నాయన్నారు. ఈ రైళ్లు అత్యాధునిక వసతులతో సిద్ధమయ్యాయి,వీటిని ఏ రూట్లలో కేటాయించారనేది క్లారిటీ లేదు. మెము రైళ్లకు గతంలో 8 నుంచి 12 కోచ్‌లు ఉంటే ఆ సంఖ్యను 16 నుంచి 20కు పెంచినట్లు తెలిపారు. అలాగే కొత్తగా 50 నమో భారత్ రైళ్లు తయారు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. 2025 జనవరి నుంచి మే నెల వరకు 100 మందికిపైగా రైళ్లపై రాళ్ల దాడికి పాల్పడ్డారని,

వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచామన్నారు. ఈ మొత్తం కేసుల్లో 12 మందిని కోర్టు దోషులుగా నిర్ధారించి ఒక నిందితుడికి 15 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మిగిలిన 11మందికి మాత్రం రూ.30,500 జరిమానా విధించినట్లు చెప్పారు. రైల్వేశాఖ అలాగే ఎవరైనా రైల్వే పట్టాలపై ప్రమాదకర వస్తువులు ఉంచినా నేరమే అన్నారు.అలా చేసిన 29 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు.మరోవైపు రైల్వేశాఖ కొత్తగా 200 రైళ్లను పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది.ఈ మేరకు రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. వీటిలో 100 మెము రైళ్లు, 50 నమో భారత్, 50 అమృత్ భారత్ రైళ్లు ఉన్నాయన్నారు. ఈ రైళ్లు అత్యాధునిక వసతులతో సిద్ధమయ్యాయి,వీటిని ఏ రూట్లలో ఈ రైళ్లు అత్యాధునిక వసతులతో సిద్ధమయ్యాయి,వీటిని ఏ రూట్లలో కేటాయించారనేది క్లారిటీ లేదు. మెము రైళ్లకు గతంలో 8 నుంచి 12 కోచ్‌లు ఉంటే ఆ సంఖ్యను 16 నుంచి 20కు పెంచినట్లు తెలిపారు. అలాగే కొత్తగా 50 నమో భారత్ రైళ్లు తయారు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

vishal-web artical-03 page:vishal-web artical-03 page.qxd 6/18/2025 4:28 PM Page 1



# ప్రధాని మోదీ జీ7కు రావడం గర్వకారణం - కెనడా ప్రధాని



జీ7 శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం పట్ల కెనడా ప్రధాని మార్క్ కార్నీ హర్షం వ్యక్తం చేశారు. మీరు ఇక్కడికి రావడం గర్వకారణం. ఇది మీ నాయకత్వ శైలి, మీ దేశ ప్రాముఖ్యతకు నిదర్శనం," అని ఆయన అన్నారు. ప్రపంచ స్థాయిలో భారతదేశం తీసుకుంటున్న నాయకత్వ భూమికను మార్క్ కార్నీ ప్రశంసించారు. జీ7 సదస్సులో భాగంగా మోదీ పాల్గొనడం ఒక గౌరవ విషయమని కెనడా ప్రధాని అభిప్రాయపడ్డారు. విభిన్న అంశాలపై మోదీ పాత్ర ఈ సమావేశంలో ఇంధన భద్రత, శుద్ధ ఇంధన పరివర్తన, భవిష్యత్తుకు సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంతర్జాతీయ ఉగ్రవాదంపై పోరు వంటి కీలక అంశాలపై చర్చలు జరిగాయి. ఈ సమస్యలపై సమగ్రంగా పరిష్కారాలు కనుగొనడానికి మోదీ వంటి నేతల ఉనికిని కెనడా ప్రధాని కీలకంగా పేర్కొన్నారు. ఈ అంశాలపై మనం కలిసి పని చేయాలన్న ఆవశ్యకత ఉంది" అంటూ ఆయన చెప్పారు. భారత ప్రాముఖ్యతపై అంతర్జాతీయ గుర్తింపు ఈ వ్యాఖ్యలు భారతదేశానికి కలుగుతున్న అంతర్జాతీయ గుర్తింపునకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశం ఒక ప్రధాన పాత్రధారిగా మారుతోంది. ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌లో భారత్ వాణిజ్యం, కూటములు, సాంకేతికత, భద్రత, శాంతి అంశాలలో కీలకంగా మారిన నేపథ్యంలో మోదీకి వచ్చిన ఆహ్వానం, అందిన గౌరవం దేశ ప్రజలకు గర్వకారణం. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి విదేశీ నేతల నుంచి వస్తున్న ప్రశంసలు భారత్ విశ్వవ్యాప్త ప్రతిష్టను ప్రతిబింబిస్తున్నాయి.

# వేటకొడవలితో భర్తను నరుకుతుంటే పారిపోయిన సోనమ్

రాజా రఘువంశీ హత్యకేసులో మరో బాంబ్‌షెల్: హత్య సమయంలో పారిపోయిన సోనమ్ దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన వ్యాపారవేత్త రాజా రఘువంశీ హత్యకేసు దర్యాప్తులో ఒక్కొక్కటిగా షాకింగ్ నిజాలు వెలుగుచూస్తున్నాయి. తాజాగా జరిగిన క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో అత్యంత కీలక విషయాలు బయటపడ్డాయి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు నిందితులందరినీ మేఘాలయలోని సోహ్రా ప్రాంతానికి తీసుకెళ్లి నేరం జరిగిన తీరును పునఃసృష్టించారు. ఈ సమయంలో పోలీసులు తీసుకున్న పాయింట్ల ఆధారంగా సోనమ్ పాత్రపై మరింత స్పష్టత లభించింది. పోలీసులు వెల్లడించిన ప్రకారం, కిరాయి హంతకులు రాజాను వేటకొడవళ్లతో విచక్షణారహితంగా నరుకుతున్న సమయంలో సోనమ్ అక్కడి నుంచి పారిపోయిందని తేలింది. అంతేకాకుండా, రాజా మరణించిన తర్వాతే ఆమె మళ్లీ అక్కడకు వచ్చినట్లు పోలీసులు ధృవీకరించారు. పోలీసుల కథనం ప్రకారం.. కిరాయి హంతకుల్లో ఒకడైన విశాల్ సింగ్ చౌహాన్, రాజాపై మొదట వేటకొడవలితో దాడి చేశాడు. రాజాకు తీవ్ర రక్తస్రావం కావడంతోపాటు నొప్పితో కేకలు వేయడం మొదలుపెట్టగానే సోనమ్ అక్కడి నుంచి పారిపోయింది. క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ సమయంలోనే రాజా హత్యకు ఉపయోగించిన రెండో వేటకొడవలిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజా మృతదేహం, మొదటి వేటకొడవలి దొరికిన రియాట్ అర్లియాంగ్‌లోని వెయ్ సావ్‌డాంగ్ పార్కింగ్ లాట్ కింద ఉన్న లోయలోనే ఈ రెండో ఆయుధాన్ని కూడా కనుగొన్నారు. తొలుత ఒకే ఆయుధంతో హత్య జరిగిందని భావించినప్పటికీ, క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ తర్వాత రెండో ఆయుధం వాడినట్లు నిర్ధారణ అయింది సోనమ్‌తో ఇకపై సంబంధం లేదు": కుటుంబం ఘాటు ప్రకటన రాజా హత్య అనంతరం బాధితుడి కుటుంబంతో పాటు సోనమ్ కుటుంబ సభ్యులు కూడా తీవ్ర మానసికంగా తలదించుకున్నారు. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్రంగా స్పందించారు. సోనమ్ మా కుటుంబానికి చెడ్డ పేరుతో పాటు అపార పరాభవాన్ని తీసుకొచ్చింది. రాజాను మేము మనవాడిలా భావించాము. అలాంటి వ్యక్తిని అమానుషంగా హత్య చేయించడం చూస్తే తట్టుకోలేకపోతున్నాం. మా కుటుంబానికి సోనమ్‌తో ఇకపై ఎలాంటి సంబంధాలు లేవు. రాజా కుటుంబానికి న్యాయం జరగాలి. ఆ పోరాటంలో మేము కూడా అండగా నిలబడతాము అని గోవింద్ ప్రకటించారు. ఈ ప్రకటనతో రాజా హత్య కేసు ఒక్క కుటుంబ సమస్య కాకుండా ఒక సామాజిక దృష్టాంతంగా మారుతోంది. న్యాయంగా నడవాలన్న ఆకాంక్ష.. మరొక రాజా మరణించకూడదు ఈ కేసు ఆధారంగా చూస్తే, ఇంటి మధ్య పెరిగిన చిచ్చు ఎంత భయంకరమైన పరిణామాలకు దారి తీస్తుందో స్పష్టమవుతుంది. నమ్మిన భార్య చేతిలోనే వ్యాపారవేత్త ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరినీ కుదిపేసే విషయం. పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తుండగా, ప్రజల ఆశయం మాత్రం ఒకటే రాజా కుటుంబానికి న్యాయం జరగాలి. సోనమ్ సహా అందరు నిందితులకు కఠినమైన శిక్షలు విధించాలి. అప్పుడే ఇటువంటి నేరాలకు చెక్ పడుతుంది. పేర్కొంటున్నారు. క్రైమ్‌సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయడం ద్వారా మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయని, వారు వెల్లడించారు.



# సైబర్ దాడులతో ఇరాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం



ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఇరాన్ ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉంది. తాజాగా, సైబర్ దాడులు కూడా ఆ దేశాన్ని వణికిస్తున్నాయి. మంగళవారం ఇరాన్‌కు చెందిన ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, సెపా బ్యాంక్ పై భారీ సైబర్ దాడులు జరిగాయి. ఫలితంగా ఆ బ్యాంక్ సర్వర్లు, ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయి. కొన్ని గంటలు కార్యకలాపాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ దాడుల ప్రభావం పెట్రోల్ బంక్‌లపై కూడా పడింది. నెట్‌వర్క్ లేనందున ప్రజలు ఇంధనం పొందలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాంకేతిక నిపుణులు పెద్ద ఎత్తున ప్రయత్నించి, ఆన్‌లైన్ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించారు. అయినప్పటికీ భవిష్యత్తులో ఇలాంటివే మరిన్ని దాడులు జరగవచ్చనే భయం ఇరాన్‌ను పట్టుకుంది. ప్రభుత్వ కమ్యూనికేషన్ పరికరాలపై నిషేధం ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, భద్రతా బలగాలు పబ్లిక్ నెట్‌వర్క్‌తో పనిచేసే ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌వాచ్‌లు వాడకూడదని ఉత్తర్వులు జారీ చేసింది. వారు వాడుతున్న పరికరాలను తక్షణమే సమర్పించాలని ఆదేశించింది. ఫోన్ల ద్వారా ట్రాకింగ్‌కు భయంతో ఆంక్షలు ఇరాన్ అధికారులు అనుమానిస్తున్నారు - ఫోన్లలోని ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా ఇజ్రాయెల్ దళాలు తమను గమ్యం చేసుకుంటున్నాయని. హమాస్ నేత ఇస్మాయిల్ హనియే హత్యకు ఈ విధానమే కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. అందుకే అధికారులు కమ్యూనికేషన్ పరికరాలపై పూర్తిగా నిషేధం విధించారు. టెహ్రాన్‌లో పరిస్థితి బీభత్సం యుద్ధ ప్రభావం టెహ్రాన్ జనజీవనాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. నగరంలో ఆహార కొరత మొదలైంది. దుకాణాలు మూతపడటంతో బ్రెడ్ కూడా దొరకడం లేదు. ప్రజలు ఇంటి నుంచి బయటికి రావడానికి కూడా భయపడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ టెహ్రాన్ ఖాళీ చేయాలి" అన్నా, పోలీసులు నిషేధం విధిస్తున్నారు.

# సిమెంట్ గిరాకీ డిమాండ్‌పై వర్షాల ప్రభావం




ఈ ఏడాది రుతుపవనాల కదలికలతో వర్షాకాలం ముందుగానే ప్రారంభమైంది. ఈ పరిణామం సిమెంట్ మార్కెట్‌పై ప్రభావం చూపనుందని ఇండియా రేటింగ్స్ వెల్లడించింది. వర్షాలు ముందస్తుగా పడటంతో నిర్మాణ పనులు మందగించనున్నాయి. దీంతో సిమెంట్‌కు గిరాకీ తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. 202324 ఆర్థిక సంవత్సరంలో సిమెంట్ డిమాండ్ 77 శాతంగా ఉండగా, 202425లో ఇది 75 శాతానికి తగ్గింది. ఇప్పుడు వర్షాకాల ప్రభావంతో 202526లో గిరాకీ మరింత క్షీణించే అవకాశముంది. ముఖ్యంగా వర్షాల కారణంగా ప్రాజెక్టుల పనులు నిలిచిపోవడం దీనికి ప్రధాన కారణం అధిక ఉత్పత్తి - తగ్గిన ధరలు డిమాండ్ తగ్గినా కంపెనీలు ఉత్పత్తిని తగ్గించలేదు. విస్తృతంగా సరఫరా కొనసాగుతోంది. దీంతో డిమాండ్ కంటే సరఫరా ఎక్కువగా మారింది. దక్షిణ భారతదేశం, తూర్పు రాష్ట్రాల్లో ధరలు తగ్గినట్టు పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. అసలు వర్షాకాలం జూన్‌లో మొదలవ్వాలి. కానీ ఈసారి మే నుంచే వర్షాలు ప్రారంభమయ్యాయి. చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఫలితంగా నిర్మాణ రంగం వెనకడుగు వేసింది. దీనితో పాటు అమ్మకాలు తగ్గిపోయినట్టు డేటా చెబుతోంది. వృద్ధిరేటు తగ్గుముఖం 2020-21 కరోనా కాలం తర్వాత, ఇప్పుడు సిమెంట్ వృద్ధిరేటు నెమ్మదిగా క్షీణిస్తోంది. 2024-25లో ఏప్రిల్‌సెప్టెంబర్‌లో వృద్ధిరేటు 56 శాతాలకే పరిమితమైంది. ఇది గత ఐదేళ్లలో తక్కువగా నమోదైన స్థాయిలో ఉంది.

# యాక్సియం4 ప్రయోగం మరోసారి వాయిదా



అంతరిక్ష ప్రయోగాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న యాక్సియం4 మిషన్ మరోసారి వాయిదా పడింది. రేపు (జూన్ 19) జరగాల్సిన ఈ ప్రయోగాన్ని ఈనెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు యాక్సియం స్పేస్ సంస్థ ప్రకటించింది. ప్రయోగానికి వినియోగిస్తున్న ఫాల్కన్9 రాకెట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల ప్రయోగాన్ని పునఃసమీక్షించి మళ్లీ తేదీ ఖరారు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే అనేకసార్లు ఈ మిషన్ వాయిదా పడడంతో అందర్నిలో ఈ ప్రయోగం సక్సెస్ అవుతుందా లేదా అని మాట్లాడుకుంటున్నారు. మిషన్ ప్రత్యేకత ఈ మిషన్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇందులో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా మొత్తం నలుగురు అంతరిక్షయాత్రికులు భాగంగా ఉన్నారు. వీరు అంతరిక్షంలోకి వెళ్లి ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ లో 14 రోజులపాటు పలు శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించనున్నారు. ఈ ప్రయోగాలు మానవ శరీరంపై అంతరిక్షం ప్రభావం, నూతన ఔషధాల అభివృద్ధి, వాతావరణ మార్పులు వంటి అంశాలపై దృష్టి సారించనున్నాయి. రాకెట్ సాంకేతికతపై పూర్తి విశ్వాసం యాక్సియం4 మిషన్ వాయిదా వల్ల వ్యోమగాముల అంచనాలు కొంత వెనక్కి వెళ్లినప్పటికీ, ప్రయోగ భద్రతే ప్రాధాన్యమని స్పేస్ సంస్థలు స్పష్టంచేశాయి. రాకెట్ సాంకేతికతపై పూర్తి విశ్వాసం వచ్చిన తర్వాత మాత్రమే ప్రయోగం చేపడతామని చెప్పిన యాక్సియం స్పేస్, ఇప్పటికే అంతరిక్ష ప్రయాణాల్లో ప్రైవేటు రంగానికి గొప్ప అవకాశాలను తెరలేపుతోంది. భారత్ తరఫున శుభాంశు శుక్లా ఈ ప్రయాణంలో భాగమవుతుండటం గర్వకారణంగా మారింది.

# మత్స్యకారులకు లభ్యమైన భారీ విచిత్ర చేప



తమిళనాడు తీరంలో ప్రళయ చేప కనపడి భయభ్రాంతులకు లోనైన స్థానికులుతమిళనాడు సముద్ర తీరంలో ఇటీవల మత్స్యకారుల వలలో చిక్కుకున్న 30 అడుగుల పొడవున్న ఓ అరుదైన చేప (స్థానికులను భయంతో వణికిస్తోంది. సాధారణంగా సముద్ర గర్భంలో నివసించే ఈ చేప ఉపరితలానికి రావడమే అపశకునంగాభావించబడుతోంది. మత్స్యకారుల ు చేపను వలలో చూసిన వెంటనే అది సాధారణ చేప కాదని గుర్తించి ఆశ్చర్యపోయారు. ఈ చేపను ఓర్ ఫిష్ గా పిలుస్తారు. శాస్త్రీయంగా దీనిని అని పేర్కొంటారు. ప్రపంచంలో అత్యంత పొడవైన ఎముకల చేపల జాతుల్లో ఇది ఒకటి. దీని వెండి మెరుస్తూ కనిపించే శరీరం, తలపై ఎరుపు రంగు కిరీటం లాంటి నిర్మాణం దీన్ని వింతగా, భయంకరంగా మార్చుతుంది. జపాన్‌లో దీన్ని ప్రళయ చేపగా పరిగణించడమే భయానికి కారణంఈ చేపపై ఆసియా దేశాలలో, ముఖ్యంగాజపాన్‌లోఎన్నోఅపవాదాలున్నాయి. అక్కడ ఈ ఓర్ ఫిష్ అనుకోకుండా తీరానికి వస్తే అది భూకంపాలు, సునామీలు వంటి ప్రకృతి విపత్తులకు సంకేతంగా భావిస్తారు. అందుకే జపాన్‌లో దీన్ని "డూమ్స్ డే ఫిష్ లేదా ప్రళయ చేపగా పిలుస్తారు. గతంలో జపాన్‌లో భారీ భూకంపాల ముందు ఈ చేపలు తీరానికి దగ్గరగా రావడం వాస్తవంగా నమోదైంది. అందుకే ఇలాంటి అరుదైన చేప సముద్రంపైకి వచ్చినప్పుడు ప్రజల్లో ఆందోళన పెరుగుతుంది. ఇప్పుడు అదే పరిస్థితి తమిళనాడు తీరంలో నెలకొంది. తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భూకంపమా? సునామీయా?అన్నభయంతోనివ్వెరపోతున్నారు .సామాజిక మాధ్యమాల్లో వైరల్: వింత చేప వీడియోతో నెటిజన్ల ఆందోళన ఈ వింత చేపకి సంబంధించిన వీడియో ఈ నెల మొదటి వారంలో సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. కొద్ది గంటల్లోనే అది వేల మందికి చేరి వైరల్ అయింది. ఇది ప్రపంచానికి చెడు సంకేతమా?" అని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించసాగారు. కొంతమంది ఇదే ఆఖరి సంకేతమా?" అంటూ భయాందోళన వ్యక్తం చేశారు. తీర ప్రాంత ప్రజలతో పాటు, వివిధ ప్రాంతాల్లోని నెటిజన్లు ఈ సంఘటనపై చర్చించసాగారు. కొందరు తమ గ్రామాల్లో ఇది జరగకపోతేనే మంచిదని కామెంట్లు చేస్తున్నారు. ఈఓర్ ఫిష్ హఠాత్తుగా కనబడడం ఒక సహజ సముద్ర సంఘటనగా భావించి, భయాన్ని పక్కన పెట్టాలి. ఒక అరుదైన సముద్ర జీవి తీరానికి వచ్చిందని గమనించినప్పుడు సంచలనం కలగడం సహజం.

# ఇజ్రాయెల్ఇరాన్ యుద్ధం.ఇండియాపై ప్రభావం ఎంత?



ఇజ్రాయెల్ ఇంకా ఇరాన్ మధ్య యుద్ధం నేటికీ 5వ రోజు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ అగ్ర సైనిక కమాండర్ సహా 9 మంది అణు శాస్త్రవేత్తలు మరణించారు. దీనితో పాటు ఇరాన్ క్షిపణి దాడి ఇజ్రాయెల్‌లో ప్రాణనష్టం ఇంకా ఆస్తి నష్టానికి కూడా కారణమైంది. అయితే ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు యుద్ధానికి ముగింపు పలకడానికి మాట్లాడుతూ, అయతుల్లా ఖమేనీ హత్యతో యుద్ధం పెరగదు, కానీ అది ముగుస్తుందని అన్నారు. ఇజ్రాయెల్‌తో సహా చాలా పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను అణు బాంబును తయారు చేయనివ్వవని నమ్ముతున్నాయి, అయితే ఇరాన్ రహస్యంగా అణు బాంబును తయారు చేయడానికి యురేనియం 235ను 90 శాతం వరకు శుద్ధి చేసింది. ఇజ్రాయెల్ ఇంకా ఇరాన్ మధ్య ఈ యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేము, కానీ ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య యుద్ధం చాలా కాలం పాటు కొనసాగితే, అది ప్రపంచంతో పాటు భారతదేశంపై కూడా చెడు ప్రభావాన్ని చూపుతుందని ఖచ్చితంగా చెప్పవచ్చు. చమురు ధరలకు రెక్కలు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ముడి చమురు ఉత్పత్తి చేసే దేశం ఇరాన్. దీనితో పాటు, ప్రపంచ చమురు వ్యాపారంలో 20 శాతం ఇరాన్ సముద్ర ప్రాంతం ద్వారానే జరుగుతుంది. ప్రస్తుతం, యుద్ధం కారణంగా, ముడి చమురు ధర 10 శాతం వరకు పెరిగింది, కానీ ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య యుద్ధం ఇదే విధంగా కొనసాగితే, రాబోయే రోజుల్లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 200కి చేరుకుంటుంది. అమెరికా చైనా తర్వాత భారతదేశం మూడవ అతిపెద్ద చమురు కొనుగోలు దేశం, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధర పెరిగితే, దాని ప్రభావం భారతదేశంలో కూడా కనిపిస్తుంది. స్టాక్ మార్కెట్లో గందరగోళం ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం కారణంగా, ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లో అస్థిరత ఉంది. వాస్తవానికి, ప్రస్తుతం ప్రపంచంలో రెండు యుద్ధాలు జరుగుతున్నాయి, మొదటిది ఉక్రెయిన్ - రష్యా మధ్య ఇంకా రెండవది ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య. పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్లో డబ్బును పెట్టుబడి పెట్టడానికి వెనుకాడుతున్నారు ఇంకా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో అనిశ్చితి వాతావరణం ఉంది. అనిశ్చితి సమయాల్లో పెట్టుబడిదారులు బంగారం వంటి సురక్షిత ఆప్షన్స్ లో పెట్టుబడి పెడతారు. డాలర్‌కు డిమాండ్ పెరుగుతుంది. చమురు ధర కారణంగా భారతదేశ దిగుమతి బిల్లు పెరుగుతుంది ఇంకా డాలర్‌కు డిమాండ్ పెరుగుతుంది. ఇది రూపాయిని బలహీనపరచవచ్చు అలాగే వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగితే రూపాయి బలహీనపడటం వల్ల విదేశాలలో చదువుకునే విదేశీ విద్యార్థుల ఖర్చులు పెరుగుతాయి. ప్రమాదంలో భారతీయ వలసదారులు: గల్ఫ్ దేశాలలో దాదాపు 80 లక్షల మంది భారతీయులు పనిచేస్తున్నారు. యుద్ధ వేడి అక్కడకు చేరితే, వారి ఉపాధి ఇంకా భద్రత ప్రమాదంలో పడవచ్చు. భారతదేశంఈదేశాల నుండి భారతీయులను రక్షించాల్సి రావచ్చు.

# ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరం : కోపెన్‌హాగన్



ప్రపంచంలో జీవించడానికి అత్యంత అనుకూలమైన నగరంగా డెన్మార్క్ రాజధాని కోపెన్‌హాగన్ నిలిచింది. ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) విడుదల చేసిన గ్లోబల్ లివబిలిటీ ఇండెక్స్ 2025 లో ఈ విషయం వెల్లడైంది. గత మూడేళ్లుగా అగ్రస్థానంలో కొనసాగుతున్న వియన్నాను వెనక్కి నెట్టి కోపెన్‌హాగన్ ఈసారి మొదటి ర్యాంకును కైవసం చేసుకుంది. స్థిరత్వం, విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో కోపెన్‌హాగన్ 100కి 100 మార్కులు సాధించడం విశేషం. 173 నగరాలు, 30 అంశాల ఆధారంగా విశ్లేషణ ఈఐయూ నివేదిక కోసం ప్రపంచవ్యాప్తంగా 173 నగరాలను 30 అంశాల ఆధారంగా విశ్లేషించారు. ఇందులో స్థిరత్వం, వైద్య సేవలు, సంస్కృతి, పర్యావరణం, విద్య, మౌలిక సదుపాయాలు వంటి కీలక విభాగాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ ఏడాది నగరాల సగటు స్కోరు 100కి 76.12గా నిలకడగా ఉంది. ఆస్ట్రేలియా నగరాల ప్రదర్శన ఈ జాబితాలో ఆస్ట్రేలియా లోని మెల్‌బోర్న్ నాలుగో స్థానంలో నిలవగా, సిడ్నీ, అడిలైడ్ నగరాలు కూడా టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాయి. జపాన్, న్యూజిలాండ్, కెనడా దేశాలకు చెందిన నగరాలు కూడా ఉత్తమ స్థానాల్లో నిలిచాయి. కెనడాలోని వాంకోవర్ పదో స్థానంలో ఉంది. లండన్ స్థానం క్షీణత అయితే, లండన్ వంటి ప్రఖ్యాత నగరాలు ఈసారి తమ ర్యాంకులను కోల్పోయాయి. అల్లర్లు, నిరాశ్రయుల సంఖ్య పెరగడం వంటి కారణాలతో లండన్ గత ఏడాది 45వ స్థానం నుంచి ఈసారి 54వ స్థానానికి పడిపోయిందని నివేదిక పేర్కొంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లండన్, మాంచెస్టర్, ఎడిన్‌బరో నగరాల ర్యాంకులు తగ్గినట్లు తెలిపింది. ఉత్తర అమెరికాలోని 21 నగరాలు 80కి పైగా స్కోర్‌తో నివాసానికి అత్యంత అనుకూలమైనవిగా నిలిచాయి. అమెరికాలో హవాయిలోని హోనొలులు 23వ స్థానంతో ఉత్తమ నగరంగా నిలిచింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా నగరాల్లో పురోగతి మరోవైపు, సౌదీ అరేబియా, యూఏఈలలో వైద్య, విద్యా రంగాల్లో వచ్చిన పురోగతి కారణంగా మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా ప్రాంత నగరాలు నివాసయోగ్యతలో మంచి వృద్ధిని కనబరిచాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పుల వల్ల ప్రపంచవ్యాప్తంగా వైద్యం, విద్య, మౌలిక వసతుల సగటు స్కోర్లు స్వల్పంగా మెరుగుపడినట్లు నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో సిరియా రాజధాని డమాస్కస్ నివాసానికి అత్యంత అననుకూల నగరంగా అట్టడుగున నిలిచింది. లిబియాలోని ట్రిపోలీ చివరి నుంచి రెండో స్థానంలో, బంగ్లాదేశ్‌లోని ఢాకా మూడో స్థానంలో ఉన్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీ, అల్జీరియాలోని అల్జీర్స్ నగరాలు కూడా నివాసానికి తక్కువ అనుకూలమైన నగరాల జాబితాలో ఉన్నాయి.



# ఇరాన్‌లో 1,500 మంది భారతీయ విద్యార్థులు



ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ లోని భారతీయులు, ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల కారణంగా వారి భద్రత, చదువుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వైద్య విద్యకు ఇరాన్ ఎందుకు గమ్యం? విదేశీ వ్యవహారాల శాఖ రెండేళ్ల కిందటి (2022) అంచనాల ప్రకారం, ఇరాన్ లో సుమారు 2,050 మంది భారతీయ విద్యార్థులు వైద్య విద్య అభ్యసిస్తున్నారు. తాజా సమాచారం మేరకు ప్రస్తుతం దాదాపు 1,500 మంది విద్యార్థులు అక్కడ ఎంబీబీఎస్ చదువుతున్నట్లు తెలుస్తోంది. టెహ్రాన్, షాహిద్ బహెష్తి, ఇస్లామిక్ ఆజాద్, హమదాన్, గోలెస్తాన్, కెర్మన్ వంటి ప్రముఖ వైద్య విశ్వవిద్యాలయాల్లో వీరు ప్రవేశాలు పొందారు. నీట్‌యూజీ సీట్లు తక్కువగా ఉండటమే కారణం భారత్‌లో వైద్య విద్యకు తీవ్రమైన పోటీ ఉండటం, ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు అధికంగా ఉండటంతో అనేకమంది విద్యార్థులు విదేశాల వైపు చూస్తున్నారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది నీట్‌యూజీ పరీక్షకు హాజరుకాగా, అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు కేవలం 1.1 లక్షలు మాత్రమే. ప్రభుత్వ కళాశాలల్లో 55,000 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఈ నేపథ్యంలో, తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య విద్యను అందించే దేశాలకు భారతీయ విద్యార్థులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఫీజులు తక్కువ ఇరాన్ లోని వైద్య విశ్వవిద్యాలయాల్లో ట్యూషన్ ఫీజులు ఐరోపా, అమెరికా దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. ఐదేళ్ల వైద్య విద్యకు సుమారు రూ.14 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా. దీనికితోడు, ఇరాన్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులను ఆకర్షించడానికిస్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తోంది. అధునాతన మౌలిక సదుపాయాలు, సమగ్ర పాఠ్య ప్రణాళిక, వైద్య చికిత్సలో అనుభవానికి అవకాశాలు ఉండటం, ఇరాన్ లో పొందిన ఎంబీబీఎస్ పట్టాకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) గుర్తింపు లభించడం వంటి కారణాలతో భారతీయ విద్యార్థులు ఇరాన్‌ను ఎంచుకుంటున్నారు. అక్కడ ఎంబీబీఎస్ పూర్తిచేసిన వారు భారత్‌లో ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఎంజీఈ)లో ఉత్తీర్ణత సాధించి ప్రాక్టీస్ చేసుకోవచ్చు. అయితే, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులు వారి ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. భారత్ ప్రభుత్వం స్పందన అవసరం ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు విద్యను కొనసాగించాలా లేక సురక్షితంగా భారత్‌కి తిరిగి రావాలా అనే తార్కిక సమస్యలో ఉన్నారు. భవిష్యత్ వీసా, చదువు కొనసాగింపు, లేదా ట్రాన్స్‌ఫర్‌కి అవకాశం ఉందా? అనే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విదేశీ వ్యవహారాల శాఖ భారత రాయబారి స్థానిక పరిస్థితులపై నేరుగా సమాచారం ఇవ్వాలి. అవసరమైతే విద్యార్థుల కోసం ఎవాక్యుయేషన్ ప్లాన్ సిద్ధం చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రియురాలిని గొంతుకోసి చంపిన ప్రియుడు!

## పెళ్లి కోసం వెళ్లిన గోవాలో విషాదాంతం

పెళ్లి చేసుకుందామనే ఆశతో బెంగళూరు నుంచి గోవాకు వెళ్లిన ఓ యువ జంట కథ విషాదాంతమైంది. వారి మధ్య తలెత్తిన ఓ వివాదం చినికి చినికి గాలివానలా మారి ప్రియురాలి ప్రాణాలను బలిగొంది. 22 ఏళ్ల యువతిని ఆమె ప్రియుడే దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని అడవిలో పడేశాడు. పెళ్లి కోసం వెళ్లిన గోవాలో విషాదాంతం కర్ణాటకలోని ఉత్తర బెంగళూరు కు చెందిన సంజయ్ కెవిన్ ఎం (22), అదే ప్రాంతానికి చెందిన రోష్ని మోసెస్ ఎం (22) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో వీరిద్దరూ ఇటీవల బెంగళూరు నుంచి గోవా కు వెళ్లారు. అయితే, అక్కడ వారి మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ, ఓ తీవ్రమైన వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం సంజయ్, రోష్నిని హత్య చేసి, ఆమె మృతదేహాన్ని దక్షిణ గోవాలోని ప్రతాప్ నగర్ అటవీ ప్రాంతంలో పడేసి పారిపోయినట్టు పోలీసులు తెలిపారు. శవం లభించిన ప్రదేశం: ప్రతాప్ నగర్ అడవి సోమవారం సాయంత్రం ప్రతాప్ నగర్ అటవీ ప్రాంతంలో ఓ యువతి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, యువతిని గొంతు కోసి హత్య చేసినట్టు నిర్ధారించారు. ఆమె రోష్ని మోసెస్‌గా గుర్తించారు. ప్రేమ వ్యవహారం, పెళ్లి ప్రతిపాదన, దానివల్ల తలెత్తిన గొడవే ఈ హత్యకు కారణమని దక్షిణ గోవా ఎస్పీ టికమ్ సింగ్ వర్మ తెలిపారు. 24 గంటల్లోనే నిందితుడి అరెస్ట్ మృతదేహం లభ్యమైన తర్వాత పోలీసులు వెంటనే దర్యాప్తు ముమ్మరం చేశారు. వారికి లభించిన కీలక సమాచారం ఆధారంగా నిందితుడిని సంజయ్ కెవిన్‌గా గుర్తించారు. హత్య వెలుగుచూసిన 24 గంటల్లోపే సంజయ్ ఆచూకీని బెంగళూరులో కనిపెట్టి అరెస్టు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. వివాదానికి దారితీసిన కచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు. హత్యకు దారితీసిన అసలు కారణం ఏమిటి? ప్రస్తుతం పోలీసులు దర్యాప్తులో వివాదానికి దారితీసిన అసలు కారణం, ఆరోజు జరిగిన సంఘటనలు, ప్లానింగ్ హత్యనా లేక హఠాత్ నిర్ణయమా? అనే కోణాల్లో ఆరా తీస్తున్నారు. రోష్నీ మోసెస్ కుటుంబానికి ఈ వార్త తీవ్ర ఆత్మవేదనను కలిగించింది. పెళ్లి అనుకోగా, ఓ దుర్మార్గ ప్రేమికుని చేతిలో పాశవిక హత్యకు గురైంది.

vishal-web artical-04 page:vishal-web artical-04 page.qxd 6/18/2025 4:37 PM Page 1



వార్త

ఏ శబ్దం చేయకు. ఎందుకంటే నీ విజయమే పెద్ద శబ్దమై వినిపిస్తుంది


- నెపోలియన్

# లండన్‌లోని కోహ్లీ ఇంట్లో గడిపిన భారత క్రికెటర్లు



టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ, జట్టుతో ఆయనకున్న అనుబంధం అలాగే కొనసాగుతోంది.కాగా, భారత జట్టు త్వరలో ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌లో భాగంగా జూన్ 20 నుంచి ఐదు టెస్టు మ్యాచ్ లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ హెడింగ్లీలో ప్రారంభం కానుంది. ఈ కీలకమైన సిరీస్‌కు ముందు భారత జట్టు కొత్త టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్, వైస్ కెప్టెన్ రిషభ్ పంత్, పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు మరికొందరు ఆటగాళ్లను కోహ్లీ లండన్‌లోని తన నివాసానికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది.బీసీసీఐ సెలక్టర్లు వీరంతా కోహ్లీ ఇంట్లో కొన్ని గంటల పాటు ఆయన ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారని సమాచారం.టెస్ట్ కెప్టెన్‌గా గిల్‌కు ఇదే మొదటి సిరీస్ కావడం విశేషం. ఐపీఎల్ సీజన్ మధ్యలో సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దీంతో బీసీసీఐ సెలక్టర్లు యువ ఆటగాడైన గిల్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. ఈ ఇంగ్లండ్ సిరీస్‌తోనే టీమిండియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) కొత్త సైకిల్‌ను ప్రారంభించనుంది. గత డబ్ల్యూటీసీ సీజన్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరుకుంటుందని అందరూ భావించినప్పటికీ చివరికి నిరాశే ఎదురైంది. టీమిండియా విజయం ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో జరగబోయే సిరీస్ భారత జట్టుకు ఎంతో కీలకంగా మారింది. కొత్త డబ్ల్యూటీసీ సీజన్‌ను టీమిండియా విజయంతో ప్రస్థానం మొదలుపెట్టాలని క్రీడాభిమానులు కోరుకుంటున్నారు. కోహ్లీ వంటి అనుభవజ్ఞుడైన ఆటగాడితో యువ ఆటగాళ్ల సమయం గడపడం, వారి మధ్య చర్చలు జరగడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# రామ్ చరణ్ పెద్దిలో భారీ ట్రైన్ యాక్షన్ సీన్లు




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పెద్ది మూవీపై భారీ అంచనాలు! మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం పెద్ది. ఈ సినిమా భారతీయ సినీ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశం ప్రేక్షకులందరినీ మంత్రముగ్ధులను చేయడమే కాకుండా, మునుపెన్నడూ చూడని థ్రిల్లింగ్ అనుభూతినిస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.పెద్ది ట్రైన్ యాక్షన్: భారతీయ సినిమాలో నూతన ప్రమాణాలు ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌కు మారింది. ఇక్కడే అత్యంత ఉత్కంఠభరితంగా, రోమాలు నిక్కబొడుచుకునేలా ఉండే ట్రైన్ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఇండియన్ సినిమాలో ఇంతకు ముందెన్నడూ ఇలాంటి యాక్షన్ ఘట్టాన్ని చూసి ఉండరని సమాచారం. అత్యంత భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో కూడిన ఈ ట్రైన్ ఎపిసోడ్ భారతదేశంలో యాక్షన్ చిత్ర నిర్మాణంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రఖ్యాత ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా ఈ సన్నివేశం కోసం అద్భుతమైన వివరాలతో కూడిన భారీ సెట్‌ను రూపొందించారు. ఈ ట్రైన్ స్టంట్ కోసం వేసిన సెట్ చూడటానికి ఓ విజువల్ వండర్‌లా ఉందని టాక్. రామ్ చరణ్ సాహసోపేతమైన స్టంట్స్, నభకాంత్ మాస్టర్ కొరియోగ్రఫీఈ యాక్షన్ సీక్వెన్స్‌లో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత సాహసోపేతమైన స్టంట్స్ చేయనున్నారని, ఇందులో నిజమైన రిస్కులు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఈ సన్నివేశం చిత్రీకరణ రేపటి వరకు కొనసాగనుంది. పుష్ప 2 చిత్రానికి పనిచేసిన, అలాగే గతంలో ఐకానిక్ క్రికెట్ షాట్‌ను రూపొందించి సంచలనం సృష్టించిన నభకాంత్ మాస్టర్ ఈ యాక్షన్ కొరియోగ్రఫీకి నేతృత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆయన ఈ సినిమాలోని అతిపెద్ద, అత్యంత ప్రతిష్ఠాత్మక యాక్షన్ ఎపిసోడ్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉత్కంఠభరితమైన స్టంట్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణలలో ఒకటిగా నిలుస్తుందని, థియేటర్లకు ప్రేక్షకులను రప్పిస్తుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.పెద్ది కథా నేపథ్యం, భారీ తారాగణం ఇప్పటికే విడుదలైన "పెద్ది టైటిల్ గ్లింప్స్ జాతీయ స్థాయిలో మంచి స్పందనను రాబట్టింది. ఇది కేవలం క్రికెట్ లేదా స్పోర్ట్స్ డ్రామా మాత్రమే కాకుండా, కథ విస్తృత పరిధి కారణంగా తెరపై చూడటానికి అనేక అంశాలు ఉంటాయని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ సినిమా నిర్మాణం షెడ్యూల్ ప్రకారం సజావుగా సాగుతోంది. ఇటీవలే చిత్ర యూనిట్ ఓ భారీ యాక్షన్ బ్లాక్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణను పూర్తి చేసింది. వీటిని అద్భుతంగా నిర్మించిన గ్రామ నేపథ్య సెట్‌లో చిత్రీకరించారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.సాంకేతిక బృందం విడుదల తేదీ ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తుండగా, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు చూస్తున్నారు. ఈ చిత్రాన్ని 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. పెద్ది విడుదల కోసం మెగా అభిమానులతో పాటు యాక్షన్ ప్రియులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

# నటుడు ఆర్య ఇంట్లో ఐటీ అధికారులు తనిఖీలు




చెన్నైలో ఐటీ దాడుల కలకలం: సీ షెల్" రెస్టారెంట్లు, ఆర్య నివాసం లక్ష్యం!చెన్నై నగరంలో బుధవారం (జూన్ 18, 2025) ఉదయం నుంచి ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి కలకలం రేపారు. ఈ దాడులు ప్రధానంగా ప్రఖ్యాత సీ షెల్" రెస్టారెంట్ చైన్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. అంతేకాకుండా, ఈ రెస్టారెంట్ చైన్‌తో గతంలో సంబంధాలున్న ప్రముఖ తమిళ నటుడు ఆర్య నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అన్నా నగర్, వేలచ్చేరి సహా నగరంలోని పలు "సీ షెల్" రెస్టారెంట్ శాఖలలో ఉదయం నుంచే ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఐటీ అధికారుల బృందాలు "సీ షెల్" రెస్టారెంట్ల కార్యాలయాలు, శాఖలకు చేరుకుని దాడులు ప్రారంభించాయి. అన్నా నగర్ బ్రాంచ్‌లో ఐదుగురికి పైగా అధికారులు రెండు వాహనాల్లో ఉదయం 8 గంటలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. పోలీసుల బందోబస్తు నడుమ ఐటీ అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడులు చెన్నై సినీ, వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఆర్య నివాసంలో సోదాలు: కారణాలు, నేపథ్యం సీ షెల్" రెస్టారెంట్లపై జరుగుతున్న దాడులతో పాటు, పూనమల్లి హై రోడ్‌లో ఉన్న నటుడు ఆర్య నివాసంలో కూడా మరో ఐటీ బృందం ఏకకాలంలో సోదాలు చేపట్టింది. గతంలో నటుడు ఆర్య ఈ అరేబియన్ రెస్టారెంట్ చైన్‌ను ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆర్య ఈ రెస్టారెంట్లను కేరళకు చెందిన కున్హి మూసా అనే వ్యాపారవేత్తకు విక్రయించినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ దాడులకు ప్రధాన కారణం, ఇప్పటికే కేరళలో కున్హి మూసాకు సంబంధించిన ఆస్తులపై ఐటీ శాఖ నిఘా పెట్టిందని, ఆ విచారణలో భాగంగానే చెన్నైలోని ఈ రెస్టారెంట్లు, ఆర్య నివాసంపై దాడులు జరుగుతున్నాయని భావిస్తున్నారు. ప్రధానంగా రెస్టారెంట్ ఆర్థిక లావాదేవీలు, యాజమాన్య మార్పులకు సంబంధించిన అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ దాడుల వెనుక ఆర్థిక అవకతవకలు, పన్ను ఎగవేతలు వంటి అంశాలు ఉన్నాయా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. యాజమాన్య మార్పు జరిగినప్పటికీ, ఆర్యకు ఇంకా ఈ రెస్టారెంట్లతో ఏదైనా ఆర్థిక సంబంధం ఉందా అనే కోణంలో కూడా ఐటీ అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఆర్య సినీ ప్రస్థానం, ప్రస్తుత ప్రాజెక్టులు నటుడు ఆర్య కేరళకు చెందినవాడైనప్పటికీ, తమిళ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు.అరిన్తుమ్ అరియామలుమ్" సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టిన ఆర్య, ఆ తర్వాత పలు విజయవంతమైన చిత్రాలతో స్టార్‌గా ఎదిగారు. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ, తన నటనతో ప్రేక్షకుల మన్ననలు పొందారు. ప్రస్తుతం ఆయన ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ దర్శకత్వంలోవేట్టువమ్" చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐటీ దాడుల వార్తలతో ఆర్య అభిమానులు కొంత ఆందోళన చెందుతున్నారు. ఈ దాడులకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఐటీ అధికారులు సోదాలు పూర్తయ్యాక అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఈ దాడుల ప్రభావం ఆర్య సినీ కెరీర్‌పై ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ఈ నెల 27 నుంచి జీ 5లో


## విరాటపాలెం సిరీస్!





ప్రస్తుతం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో థ్రిల్లర్ టచ్‌తో కూడిన సినిమాలు, సిరీస్‌లకు విపరీతమైన క్రేజ్ లభిస్తోంది. ఈ తరహా కంటెంట్‌కు విశేషమైన ఆదరణ దక్కుతుండటంతో, ఓటీటీ సంస్థలు ఇలాంటి కాన్సెప్ట్‌లతో పోటీ పడుతున్నాయి. ఈ కోవలోనే సూపర్ నేచురల్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన సిరీస్‌గా విరాటపాలెం: మీనా రిపోర్టింగ్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఇది వినూత్నమైన కథాంశంతో, ఉత్కంఠ రేపే సన్నివేశాలతో కూడుకుని ఉంటుందని అంచనా వేస్తున్నారు.విరాటపాలెం నిర్మాణ నేపథ్యం, విడుదల వివరాలు కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌ను గతంలో విజయవంతమైన రెక్కీ సిరీస్‌ను నిర్మించిన నిర్మాతలు రూపొందించారు. ఈ సిరీస్‌లో అభిజ్ఞ మరియు చరణ్ లక్కరాజు ప్రధాన పాత్రలు పోషించారు. జీ5 ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈ సిరీస్‌ను స్ట్రీమింగ్ చేయనుంది. ఈ నెల 27వ తేదీ నుంచి విరాటపాలెం: మీనా రిపోర్టింగ్ సిరీస్ అందుబాటులోకి వస్తుందని అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో పాటు సిరీస్‌కు సంబంధించిన ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు, ఇది ప్రేక్షకుల ఆసక్తిని మరింత పెంచుతోంది.విరాటపాలెం కథా నేపథ్యం - ఒక మర్మమైన గ్రామం 1980ల కాలం నేపథ్యంతో విరాటపాలెం: మీనా రిపోర్టింగ్ కథ నడుస్తుంది. విరాటపాలెం అనే మారుమూల గ్రామం ఈ సిరీస్ కథకు కేంద్రం. ఈ గ్రామంలోని యువతులకు వివాహాలు కావడం లేదు. దీనికి కారణం మర్మమైన సంఘటనలు. పెళ్లి రోజునే పెళ్లి కూతురు చనిపోతూ ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఇలా జరగడాన్ని గ్రామ ప్రజలు తమ గ్రామానికి గల శాపంగా బలంగా నమ్ముతుంటారు. ఈ విచిత్రమైన, భయానకమైన పరిస్థితులే కథకు మూలం.పోలీస్ కానిస్టేబుల్ అభిజ్ఞ పరిశోధన - సవాళ్లతో కూడిన రహస్యం ఈ నేపథ్యంలోనే ధైర్యవంతురాలైన పోలీస్ కానిస్టేబుల్ అభిజ్ఞ విరాటపాలెం గ్రామానికి వస్తుంది. గ్రామంలో జరుగుతున్న విచిత్రమైన సంఘటనలపై ఆమెకు అనుమానం కలుగుతుంది. ఈ మరణాల వెనుక ఉన్న అసలు రహస్యాన్ని ఛేదించడానికి ఆమె రంగంలోకి దిగుతుంది. ఆ ప్రయత్నంలో అభిజ్ఞకు ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి? గ్రామ ప్రజలు నమ్ముతున్నది నిజమేనా, లేక దీని వెనుక ఇంకేదైనా కారణం ఉందా? ఈ రహస్యాన్ని కనిపెట్టడంలో అభిజ్ఞ ఎలాంటి గండాలను ఎదుర్కొంటుంది? ఈ ప్రశ్నల చుట్టూనే కథ నడుస్తుంది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సూపర్ నేచురల్ అంశాలతో కూడిన ఈ సిరీస్ ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించే అవకాశం ఉంది. ఈ నెల 27న జీ5లో సిరీస్ స్ట్రీమింగ్ ప్రారంభమైన తర్వాత, విరాటపాలెం గ్రామంలోని రహస్యాలు ఎలా బయటపడతాయో చూడాలి.



**పోలాండ్:** పోలాండ్ చరిత్ర, ఆకర్షణలతో నిండి ఉంది. క్రాకో, వార్సా వంటి నగరాల్లో అందమైన వీధులు, పాత భవనాలు, ఆనందించడానికి చాలా సంస్కృతి ఉన్నాయి. క్రాకో చౌకగా, శక్తితో నిండినందున విద్యార్థులు, బ్యాక్‌ప్యాకర్లకు చాలా నచ్చుతుంది. మీరు రుచికరమైన పోలిష్ ఆహారాన్ని ప్రయత్నించవచ్చు. మ్యూజియం లను సందర్శించండి. ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా నడక పర్యటనలకు వెళ్లండి. మీరు ప్రకృతిని ఇష్టపడితే పోలాండ్‌లో అందమైన గ్రామీణ సరస్సులు, అడవులు కూడా ఉన్నాయి. మీరు బడ్జెట్‌లో ప్రయాణిస్తుంటే యూరప్‌లో వెళ్ళడానికి ఇది ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.






# గిల్‌ను ఇంగ్లండ్ లక్ష్యంగా చేసుకుంటుందన్న నిక్ నైట్

డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో తొలి సిరీస్‌కోసం భారత జట్టు పక్కాగా సిద్ధమవుతోంది. ఇంగ్లండ్‌తో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది శుభ్‌మన్ గిల్ సేన. ఇప్పటికే ఆటగాళ్లంతా ఇంగ్లండ్ చేరుకున్నారు. సిరీస్ ఆరంభానికి సమయం దగ్గరపడుతుండటంతో జట్టు ఆటగాళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు.ఈ నేపథ్యంలో,కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంటుందని ఆ జట్టు మాజీ ఆటగాడు నిక్ నైట్ అభిప్రాయపడ్డాడు. కెప్టెన్‌గానూ, ప్రధాన బ్యాటర్‌గానూ గిల్ ఎలా రాణిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న తరుణంలో నిక్ నైట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.ప్రతి జట్టుకూ ప్రత్యర్థి కెప్టెన్‌ను ఒత్తిడిలోకి నెట్టడం చాలా ముఖ్యం. ఇంగ్లండ్ కూడా అదే వ్యూహాన్ని అనుసరిస్తుందని నేను భావిస్తున్నాను.గిల్ అద్భుతంగా కెప్టెన్ కనుక కాస్త ఇబ్బంది పడితే, ఆ ప్రభావం సహజంగానే డ్రెస్సింగ్ రూమ్‌పై పడుతుంది. అందుకే, శుభ్‌మన్ గిల్‌ను టార్గెట్ చేసి, అతడిని వీలైనంత త్వరగా పెవిలియన్‌కు పంపాలని, తద్వారా అతడిని అసౌకర్యానికి గురిచేయాలని ఇంగ్లండ్ జట్టు ప్రయత్నిస్తుంది" అని నిక్ నైట్ పేర్కొన్నాడు. స్వదేశంలో గిల్ అద్భుతంగా రాణించినప్పటికీ, విదేశీ గడ్డపై అతని ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. విదేశాల్లో ఇప్పటివరకు ఆడిన 15 టెస్టు మ్యాచ్‌లలో గిల్ 27.53 సగటుతో 716 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక సెంచరీ ఉంది. అదే సొంత గడ్డపై ఆడిన 17 మ్యాచ్‌లలో 42 సగటుతో 1,177 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు శతకాలు ఉన్నాయి. ఈ గణాంకాల నేపథ్యంలోనే ఇంగ్లండ్ జట్టు గిల్‌ను లక్ష్యంగా చేసుకోవచ్చని నైట్ అంచనా వేశాడు.అయితే, గిల్ ప్రతిభను కొనియాడుతూ శుభ్‌మన్‌కు ఇది చాలా పెద్ద సిరీస్ కాబోతోంది.అతడిని ఇబ్బంది నేను అతనికి పెద్ద అభిమానిని. అండర్19 ప్రపంచ కప్ ఆడుతున్నప్పటి నుంచే అతని ఆటను గమనిస్తున్నాను.అప్పట్లోనే తను అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఆటగాడు అవుతాడని నేను ఊహించాను" అని నిక్ నైట్ ప్రశంసించాడు. అదే సమయంలో గిల్ తన బ్యాటింగ్ టెక్నిక్‌ను మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నాడు. ఇంగ్లండ్ బౌలర్లు ఈ అంశంపైనే ప్రధానంగా దృష్టి సారించి అతడిని ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డాడు.కాగా, భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. సిరీస్‌లోని తొలి టెస్టు మ్యాచ్ లీడ్స్ మైదానం వేదికగా జరగనుంది.బీసీసీఐ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.భారత యువ జట్టు ప్రదర్శన ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఈ రెండు అగ్రశ్రేణి జట్లకు ఇదే మొదటి సిరీస్ కావడం విశేషం.భారత జట్టుకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనుండగా, మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్‌హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఇప్పటికే ఇంగ్లాండ్ పర్యటనకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తొలి టెస్టుకు తుది జట్టుపై కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది.ఇంగ్లాండ్ లయన్స్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీతో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కరుణ్ నాయర్‌కు కీలకమైన మూడో స్థానంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. అదే జరిగితే, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే సూచనలున్నాయి. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్ లేదా ధ్రువ్ జురెల్‌లలో ఒకరికి చోటు దక్కవచ్చు. మిడిల్ ఆర్డర్, లోయర్ ఆర్డర్‌లలో తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్‌లు ఉండే అవకాశం ఉంది.

# యూరప్‌లో చౌకగా విహరించదలచిన వారికోసం

## టాప్ 5 దేశాలు

యూరప్ అంటే ఖర్చుతో కూడిన టూర్ అనిపించవచ్చు కానీ, నిజానికి అక్కడ కొన్ని దేశాలు తక్కువ బడ్జెట్‌లో విహరించదగిన ప్రదేశాలను కలిగి ఉంటాయి. నిజం ఏమిటంటే యూరప్‌లో చాలా అందమైన, సరసమైన దేశాలు ఉన్నాయి. కింది ఐదు దేశాలు అందమైన లొకేషన్లు, చౌక ధరలు, సులభమైన ప్రయాణ వ్యవస్థతో బడ్జెట్ ట్రావెల్‌కి బెస్ట్ ఛాయిస్‌లు:




**బల్గేరియా:** బల్గేరియా తూర్పు యూరప్‌లో ఉన్న దేశం. ఇక్కడ సముద్ర తీరాలు, పర్వతాలు, పురాతన నగరాలు పర్యాటకులను ఆకట్టుకుంటాయి.రంగులు, చరిత్రతో నిండిన ప్లోవ్‌డివ్ పాత పట్టణం గుండా మీరు నడవవచ్చు. ఎండ ఎక్కువగా ఉండే, రద్దీగా లేని నల్ల సముద్రం వెంబడి ఉన్న బీచ్‌లను కూడా మీరు ఆస్వాదించవచ్చు. మీరు ప్రకృతిని ఇష్టపడితే, హైకింగ్ లేదా స్కీయింగ్ కోసం పర్వతాలను వీక్షించవచ్చు. ఇక్కడ ఆహారం చౌకగా, రుచికరంగా ఉంటుంది. పబ్లిక్ బస్సులు, రైళ్లు ఉపయోగించడానికి సులభమైనవి, చాలా సరసమైనవి. డబ్బు ఆదా చేయాలనుకునే ప్రయాణికులకు ఈ దేశం నిజంగా మంచిది.



**హంగరీ** హంగరీ ప్రధానంగా దాని రాజధాని బుడాపెస్ట్ వల్ల పాపులర్. ఇది చరిత్ర, నదీ పర్యటనలు, నైట్ లైఫ్‌కు ప్రసిద్ధి.బడ్జెట్ ప్రయాణికులకు హంగేరీ మరో అగ్ర ఎంపిక. రాజధాని నగరం బుడాపెస్ట్ వెచ్చని స్నానపు గదులు, వంతెనలు, అద్భుతమైన భవనాలకు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పటికీ జీవితం, వినోదంతో నిండి ఉంది. మీరు చౌకైన ఆహారం, చౌకైన బస స్థలాలను కనుగొనవచ్చు. ఇది సుదీర్ఘ పర్యటనలకు గొప్పగా చేస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాలలో కోటలు, చిన్న పట్టణాలు, సరస్సులు కూడా ఉన్నాయి. హంగేరీ అందం, చరిత్ర కలిగి ఉంది.

**అల్బేనియా:** నీలి నీటి సముద్రతీరాలు, పర్వతాలు,చారిత్రక ప్రదేశాలతో పర్యాటకులకు చౌక ధరలకే లభించే స్వర్గధామం.అల్బేనియా అంతగా ప్రసిద్ధి చెందలేదు. కానీ ఇది యూరప్‌లోని ఉత్తమ బడ్జెట్ గమ్యస్థానాలలో ఒకటి. ఇది గ్రీస్ లో ఉన్న బీచ్‌ల మాదిరిగానే కనిపించే శుభ్రమైన నీలిరంగు బీచ్‌లను కలిగి ఉంది. ప్రజలు దయగలవారు. ఆహారం తాజాగా రుచితో నిండి ఉంటుంది. రాతి ఇళ్ళు, అద్భుతమైన దృశ్యాలను కలిగి ఉన్న బెరాట్, జిరోకాస్టర్ వంటి పాత పట్టణాలను మీరు సందర్శించవచ్చు. ఎక్కువ మంది పర్యాటకులు ఉండరు కాబట్టి ఇది మరింత ప్రశాంతంగా, ప్రత్యేకంగా అనిపి స్తుంది. బీచ్ సంస్కృతి,పొదుపుకోరుకునేవ్యక్తులకఅల్బేనియా సరైనది.





**రొమేనియా:** రొమేనియాను ట్రాన్సిల్వేనియా రాష్ట్రం, డ్రాకులా కథల ద్వారా చాలా మంది గుర్తిస్తారు.రొమేనియా ఒక అద్భుత కథలోని ప్రదేశంలా అనిపిస్తుంది. మీరు డ్రాక్యులా కోట అని పిలువబడే ప్రసిద్ధ బ్రాన్ కోట వంటి కోటలను సందర్శించవచ్చు. ఈ దేశం పచ్చని కొండలు, ప్రశాంతమైన గ్రామాలు, పాత సంప్రదాయాలతో నిండి ఉంది. ట్రాన్సిల్వేనియా అన్వేషించడానికి గొప్ప ప్రాంతం, మీరు హైకింగ్ లేదా ప్రకృతి పర్యటనలను ఇష్టపడితే కార్పాతియన్ పర్వతాలు ఉన్నాయి. రాజధాని బుకారెస్ట్‌లో చాలా పార్కులు, మ్యూజియంలు, చూడటానికి సరదా ప్రదేశాలు ఉన్నాయి. ఉత్తమ భాగం ఏమిటంటే ప్రతిదీ చాలా ఇతర యూరోపియన్ దేశాల కంటే చాలా చౌకగా ఉంటుంది.